# దేవుని జీ

మధురాంతకం రాజారాం



రాధాపతి రబ్బరుగాజు వెనుక
ఎంతగాఢ ఠింగో ప్రకాశానికేమి
తెలుసు?

సమయం—ప్రొద్దు గూట్లో పడుతూ పడుతూ వున్న సాయంకాలం స్థలం—పట్టణాని కవతల నదీతీరం పైన వినీలాకాశం. ఎట్టఎదుట నదీ ప్రవాహం. నదికావైపున భూదేవి కట్టుకున్న పచ్చని చీరలాంటి వరిపొలాలు. మంటికీ మింటికీ నిచ్చెనలువేస్తున్న సంధ్యాసూర్యుడి బంగారు కిరణాలు అదృశ్యం ఎవరికిమాత్రం ఆనందప్రదంగాదు? ఐదారుమెట్ల కబిలబావుల్లో దిగి పాతాళగంగల్లో స్నానంచేయడానికి అలవాటుపడిన రాధాపతికి ప్రవాహోదకం కనిపించగానే ప్రాణాలు లేచి వచ్చాయి. ఏటి ఇసుకతిన్నపైన నిల్చుని నీలిరంగు తివాసీకి మల్లే నిశ్చలంగావున్న నీటివైపు చూస్తూ "స్నానం చేద్దామా ప్రకాశం!" అన్నాడు రాధాపతి. "ఓ చేద్దాం మేష్టారూ! అరగంటసేపు యీదులాడితే రాత్రికి నిద్ర బాగా పడుతుంది" అన్నాడు ప్రకాశం

పరిగెడుతున్న నీరు శరీరానికి గిలిగింతలు పెడుతుంది. చొక్కా క్రింద చెమట చిరచిరలాడిపోయే వేసవికాలపు సాయంకాలాల్లో చల్లనీటి స్నానం శరీరానికి మాత్రమేగాదు, మనసుకు గూడా హాయిగా వుంటుంది. ప్రవాహజలంలో నిక్షిప్తమైవున్న సుఖాన్నంతా తనొక్కడే బాపుకోదలచినట్టుగా రాధాపతి పదినిమిషాలపాటు నీళ్ళను కలచివేశాడు. అంతటితో తనివితీరక బుడుంగున మునిగి పైకి లేచాడు. అతడి బలవంతంమీద ప్రకాశం గూడా తల ముంచక తప్పిందిగాదు. స్నానంచేసి ఈవలికి వచ్చేసరికే తల భారమైపోతున్నట్టుగా ఫీలయ్యాడు ప్రకాశం. రాధాపతి తల సంగతేమిటోగానీ, అనుకోకుండా తటస్థించిన జలక్రీడలవల్ల అతని శరీరం సొమ్మసిల్లిపోయినమాట నిజం! ఎప్పుడెప్పుడు యిసుకపైకి వ్రాలిపోదామా అన్న తొందరలో అతడుత్తరీయంతో ఆదరా బాదరాగా ఒళ్ళుదుడుచుకుని చొక్కా తిరగేసి తొడుక్కున్నాడు. తీరా తొడుక్కున్నాక "అత్రగాడికి బుద్ధిమట్టు అంటే యిదేనా ప్రకాశం!" అంటూ మళ్ళీ చొక్కాతీసి తొడుక్కునే ప్రయత్నంలో పడిపోయాడు

సన్నగా యించుక సవ్వడి—గచ్చు నేలపైన బ్లేడుముక్క పడితే కలిగే సవ్వడి ఎలాంటిది? అలాంటిది—ఉన్నట్టుండి వినిపించింది.

"జేబులోనుంచి ఏమిటో పడిపోయినట్టుంది మేష్టారూ!" అంటూ దగ్గరికి వచ్చాడు ప్రకాశం.

రాలిపోయిన వస్తువు ఓ రబ్బరు గాజు!

"రబ్బరుగాజా మేష్టారూ! ఇదేనా మీ జేబులో నుంచి రాలిపోయింది?" గాజును చేతికి తీసుకుని ఆశ్చర్యం తొణికిసలాడుతున్న కళ్ళతో రాధాపతివైపు చూచాడు ప్రకాశం.

ప్రకాశంచేతిలోని గాజును తీసుకుని జేబులోపదిలపరచుకుంటూ యిసుకలో కూలబడ్డాడు రాధాపతి.

సూర్యుడస్తమించాడు. చీకట్లు మెల్లమెల్లగా ముసరుకో మంకిస్తున్నాయి దూరంగా పర్వతాలు

(60-వ పేజీ చూడండి)






# నారసింహ లేహ్యం

ంగారుతో చేరినది మేహము.
)క్షాశ, నిస్సత్తువ వగైరా హరించి
ంలము రక్తవృదికల్గించును 20 తు॥
కప్పి రు 3-8-0 పోస్టేజి రు 1-1-౦

పి ఎ ఎ అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం.
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈవ్యాధి, తనబంధలో చిక్కినవారిని అరోజు కారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి కాననచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతునోరు యెండుట, గురదలు, కాళ్ళలో పగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేలమంది తమబాధలనుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహముతగ్గి... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 రోజులలో నే లేక 3 మీకు చాలాభాగము నివారణయగును. కొద్ది రోజులలోనే మీకు పగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్దివ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యము లేదు నిరాహారముతోనుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషు కరపత్రములు అడిగిన వారికి ఉచితముగా పంపబడును. 50 బిళ్ళల ఖరీదు రు. 6-75 న. పై. మాత్రమే. పోస్టేజి నిమిత్తం రు 1-6 న పై. అదనం. (ఒకేసారి రెండు, అంతకుపైగా సీసాలను తీసికొన్నచో పోస్టేజి ఉచితం.)

Venus Laboratories (A P. W)

P O Box No 587, Calcutta


(15-వ పేజీ తరువాయి)

గాంభీర్యాన్ని వెలార్చుతూ నిల్చున్నాయి. ఆకల్లాడని ప్రకృతి నిలబెట్టిన చిత్తరువులావుంది తలుపులు బిగించి కిటికీలు మూసివేసిన మహా సౌధంలా బ్రహ్మాండభాండం స్తబ్ధతకు నిలయమై పోయింది బయటమాత్రమేగాదు, ప్రకాశం అంతరంగంలోకూడా అదే పరిస్థితి! మగవాడి జేబులో ఆడవాళ్ళు చేతులకు తొడుక్కునే రబ్బరుగాజు! అందునా అది రాధాపతిగారి జేబు

* * *

ఇక్కడ కాసేపాగి రాధాపతి ఎవరో, ప్రకాశమెవరో వివరించుకోడం న్యాయం ఆ యిద్దరిదీ యించుమించుగా బాదరాయణ సంబంధం! వాళ్ళిద్దరూ ఒకరికొకరు తటస్థపడడం దానంతటదే ఒక విచిత్రోదంతం!

గడచిపోయిన రాత్రి ఒకానొక నాటక ప్రదర్శనానికి హాజరయ్యాడు ప్రకాశం నాటకాలపట్ల మోజని చెప్పగూడదుగానీ, వాటిని వ్రాసే రచయిత ఎలా వుంటాడో చూడాలన్నది అతడి చిరకాల సంకల్పం కరపత్రాల్లోనేమో కవిగారికి సన్మానమని పెద్దపెద్ద అక్షరాలతో ముద్రించారు తీరా వెళ్ళి చూడబోతే అక్కడ కవీలేడు, గవీ లేడు! వస్తానని చెప్పి అతడు గైర్ హాజరైనందుకు ఆ నాటక నిర్వాహకులైనా పెద్దగా విచారించినట్టు తోచదు వాళ్ళు లౌడ్ స్పీకరులో చిన్న ప్రకటనచేసి అప్పటికప్పుడు తమ కార్యక్రమాన్ని సవరించుకున్నారు

అందుకుతోడూ ఆ ప్రదర్శనంగూడా అనుకున్నంత బాగా రాణించలేదు. నిరాశతో, నిస్పృహతో అర్థరాత్రప్పుడు యింటికి తిరిగివచ్చి పక్కమంచంపైన మేను వాల్చాడు ప్రకాశం

వాన వెలిసినరాత్రి చాలా ప్రశాంతంగా వుంటుందని చెబుతారు నాటకం చూసిన రాత్రి అందుకు వ్యతిరేకమైతే గావచ్చు పిల్ల తెమ్మెరలా కదిలివచ్చి సోకీ సోకకుండా వెళ్ళిపోవడమేగానీ, ఆ రోజు రాత్రి నిద్రాదేవత ప్రకాశాన్ని పొదివి కౌగిల్లోకి తీసుకున్న జాడలు లేవు

తెల్లవారడం గూడా బాగానే తెల్లవారింది ప్రకాశానికి — వసారాలో కటికనేలపైన పడుకుని గుర్రుపెడుతున్న ఒకానొక అపరిచితుడి దర్శనంతో!

గృహస్థులు వీధివైపున వసారాలు కట్టివుంచడం దారంటపోయే దానయ్యల శయ్యా సౌకర్యాలకుగాదు! ప్రకాశానికి కోపం వచ్చింది

"ఇదిగో, నిన్నేనయ్యా నిన్నే! ఇది సత్రంగాదు మఠంగాదు పడుకున్నందుకు అద్దె యివ్వనక్కర్లేదుగానీ, లేచి వెళ్ళిపోతే చాలు" అంటూ ప్రకాశం అతణ్ణిలేపి కూర్చోబెట్టాడు

లేచికూర్చున్న అపరిచితుడు ముప్ఫై యేళ్ళవాడు చెదరిపోయిన క్రాపింగు నిద్రా పారవశ్యం తాలూకు మత్తులో జోగుతున్న ముఖం ఆ ఆకారంలో ప్రత్యేకించి చెప్పుకోదగ్గవి అతడి కళ్ళు అవి నెమ్మదిగా, నిశ్చలంగా వున్నాయి కానీ వాటిలోనుంచీ ప్రసరిస్తున్నవిమాత్రం ఖరకరుడి ఉదయ కిరణాల్లాంటి చురుకైన చూపులు

"మానవుడి అనంతయాత్రలో ఈ ప్రపంచాన్నే ఒక పాంథశాలగా పేర్కొంటారు ప్రపంచమే సత్రమైనప్పుడు—యిల్లుమాత్రం కాకపోతుందా!" ఇప్పుడతని పెదవిపైన చిరునవ్వు గూడా పొరాడుతోంది !

ఎదురుచూడని ప్రతిఘటన! ప్రకాశం తడబడిపోయాడు ఏదో చెప్పదలచుకున్నాడు అంతలో మరిచిపోయాడు చివరకు "అబ్బే, అది కాదండీ! నిద్రపోవాలనుకుంటే పట్టణంలో యింతకన్నా మంచి విడుదులు దొరకక పోవుగదా!" అంటూ నీళ్ళు నమిలాడు

"కానీ నేను వందమైళ్ళు ప్రయాణంచేసి ఈవూరికి రావడం యిక్కడ నిద్రించడానికి అనువుగా ఎక్కడెక్కడ ఎలాంటి విడుదులు దొరుకుతాయని అన్వేషించడానికేనంటావా బాబూ? సాయంత్రం ఆరుగంటలకల్లా ఈవూరి స్టేషనులో ఆగవలసిన రైలుబండి మార్గమధ్యంలో ఏదో ప్రమాదం జరిగిందని ఎనిమిదిగంటల ఆలస్యం చేస్తుందని ఎవరనుకున్నారు? తీరా రెండు గంటలప్పుడు వూళ్ళోకొకివస్తే యిక్కడ నా గమ్యస్థానాన్నిగురించిన ఆచూకీ ఎవరు చెబుతారు? ఐనా మొండిగా వీధులవెంట నడుస్తున్నాను. ఇక్కడెక్కడో ఓ కుక్క మొరుగుతూ పైకొచ్చేసింది మొరిగే కుక్క కరవదంటారు! కానీ ప్రతి సిద్ధాంతానికీ అపవాదులుంటాయిగదా! దిక్కులు తెలియకుండా పారిపోతూ యిలా వచ్చేశాను. ఆ కుక్కబారినుంచి తప్పించుకోడానికి నాకీ వసారా శరణ్యమైంది "

'అయ్యోపాపం!'—జాలిపడ్డాడు ప్రకాశం ఇలాంటివాణ్ణి పట్టుకుని తేలికమాట లన్నందుకు కించపడిపోతూ "ఇంతకూ యిక్కడ మీ గమ్యస్థానమేదో చెప్పారుకారు "అంటూ విషయాంతరంలోకి వచ్చేశాడు

"ఏదోసభ! పూర్తిపేరు నాలుక చివరలోనే ఆడుతోంది బహుశా కృష్ణవిలాస సభైతే కావచ్చు "

"ఏమిటేమిటీ?" విస్తుపోతున్నాడు ప్రకాశం! "ఐతే డ్రామాహాలుకన్నమాట ! రాత్రి నాటకం జరిగిందక్కడే! నేనూ నాటకానికి వెళ్ళొచ్చాను ఐతే మీరు వందమైళ్ళ దూరంనుంచి యిక్కడికి రావడం నాటకం చూడ్డానికన్నమాట?!"

అపరిచితుడు నాలుగైదుక్షణాలపాటు తటపటాయించాడు ఇంకా సంశయిస్తూ కూచుంటే అవతలి వ్యక్తి ఏమనుకుంటాడోనన్న సందేహంతోనే గావచ్చు, హఠాత్తుగా ఓనిర్ణయానికి వచ్చినట్టుగా "చేసిన పాపం చెబుతే పోతుందంటారు! అందుకనే చెబుతున్నాను ఆ నాటకం వ్రాసింది నేనే" అన్నాడు

"మీరా! రాధాపతిగారు మీరేనా? ఆశ్చర్యంగా వుంది. నా చెవుల్ని నేనే నమ్మలేకుండా వున్నాను. చూడండి మేష్టారూ! మీరు నన్ను మన్నించాలి. తప్పుదు తెలియకుండా ."

ప్రకాశానికి అద్భుతగిలి "ఇప్పుడేమంత అగౌరవం జరిగిపోయిందని! మరేం పరవాలేదులే

తమ్ముడూ! అనవసరంగా క్షమాపణలెందుకూ!" అంటూ గారటమాటలు పలికాడు అపరిచితుడు — ఉరఫ్ రాధాపతి!

"అంతకంటే మీరేం చెబుతారు మేష్టారూ! వామూలంగా పొరబాటు జరిగినమాట నిజం అందుకు నన్ను క్షమిస్తూ, మీరు మా ఆతిథ్యాన్ని స్వీకరించాలి మీరింకా యిలాగే అరుగుపైనే కూర్చుంటే నాకు బాధగా వుంటుంది లేచి లోపలికి రండి మేష్టారూ!" ప్రాధేయపడ్డాడు ప్రకాశం

తంతే వెళ్ళి గారెలబుట్టలో పడటమంటే యిదే కాబోలు ననుకున్నాడు రాధాపతి మారు మాట లేకుండా అతడు ప్రకాశాన్ని వెంబడించాడు

రాధాపతిని గదిలో కూర్చోబెట్టి యిల్లంతటా చిందులు తొక్కేస్తున్నాడు ప్రకాశం "అమ్మా! అయిదు నిమిషాల్లో కాఫీ తయారు కావాలి ఒరేయ్ రవీ! పళ్ళపొడి డబ్బాఎక్కడ? పిన్నీ! అరగంటలో స్నానానికి నీళ్ళు తోడేస్తావుగదూ "

ప్రకాశం గదిలోకి తిరిగి రాగానే అన్నాడు రాధాపతి "చూడు తమ్ముడూ! మొగమాటంవల్ల చెబుతున్నాననుకోవద్దు ఇంతింతలేసి అతిథ్యం మర్యాదలకు నేను తట్టుకోలేను "

"మీరూరుకోండి మేష్టారూ! మీరిలా రావడం నాకెంతో సంతోషంగా వుంది ఈ రోజంతా మీరు మా యింటిదగ్గరినుంచీ కదలగూడదు అంతగా అవసరమైతే నేనా నాటకాలరాయుళ్ళను కలుసుకుని మీ రాకనుగురించి తెలియపరుస్తాను" అన్నాడు ప్రకాశం

గోడలకు వ్రేలాడుతున్న చిత్రాలకేసి చూస్తూ వాలుకుర్చీలో కూర్చున్నాడు రాధాపతి బయటి మంచీ గదిలోపలికి రాగానే ఎట్టఎదుట గోడపైన కనిపించేది ఉమర్‌ఖయామూకు సాకీ మధుపాత్రవందిస్తున్న దృశ్యం దాని కటువైపున బృందావనంలో వేణుగోపాలుడి రాసలీలా మహోత్సవం వేరొకవైపున విశ్వామిత్రుని ఎదుట మేనక నృత్యభంగిమ ఇవిగాక డజన్ల లెక్కలో సుందర ప్రకృతిదృశ్యాల ప్రతిరూపాలు ఒయ్యారంగా ప్రవహించే సెలయేళ్ళు వాటి ఒడ్డున తీర్చిదిద్దినట్టున్న పొదరిళ్ళు ఆషాఢమేఘాల క్రింద పురివిప్పిన మత్తమయూరాలు అంబరాన్ని చుంబిస్తున్న మంచుకొండలు అబ్బురమేమిటంటే ప్రతి సుందరదృశ్యాన్నీ తనదిగా చేసుకోవాలన్న తహతహ ఎక్కువగానే వున్నట్టుంది ప్రకాశానికి! అతడొకచోట నదిపైన తేలిపోతున్న పూలతెప్పలో తన చిన్న సైజు ఛాయా చిత్రాన్ని పొందుపరిచాడు మరొకచోటనైతే వేర్పుగా కత్తిరించిన తన రూపచిత్రాన్ని నెలవంక వంపులో అతికించుకున్నాడు!

ఆపాటికి ప్రకాశం తమ్ముడు రవీంద్రుడు పళ్ళపొడిడబ్బాను వెదికి పట్టేశాడు దంతధావనం పూర్తికాగానే కాఫీ ప్రత్యక్షమైంది కాఫీ తీసుకోగానే స్నానం స్నానానంతరం ఉపాహారం రాధాపతి తాంబూలం మెసవుతాడో, లేక సిగరెట్లు మసిచేస్తాడో తెలియక ప్రకాశంపళ్ళెంలో తాంబూలద్రవ్యాలమూ, పాకెట్టు నిండుగా సిగరెట్లను టేబిలుపైన హాజరుపరిచేశాడు.

తాంబూలసేవనానికి అనుపానంగా సిగరెట్టు గూడా కాలుస్తూ చిద్విలాసంగా వాలుకుర్చీలో పవ్వళించాడు రాధాపతి

ప్రకాశం మెల్లగా ఉపక్రమించాడు "చూడండి మేష్టారూ! మీరు కోప్పడకుంటే నే నొకమాట చెప్పుకోవాలి "

సిగరెట్టు పొగలోనుంచీ ప్రకాశంవైపు చిత్రంగా చూస్తూ "ఎంతమా టెంతమాట! కోప్పడ్డం కూడానా! ఏమిటో చెప్పవయ్యా ప్రకాశం!" అన్నాడు రాధాపతి

"మరేంలేదు ఎక్కడా ముద్రింపబడలేదనుకోండి ఇటీవల ఒకటి రెండేళ్ళుగా నేనూ కథలు వ్రాస్తున్నాను "

"నీ యిల్లు బంగారంగానూ!" పొట్టచెక్కలయ్యేట్టుగా నవ్వేశాడు రాధాపతి "అప్పటికి రచనావ్యాసంగాన్నంతా ఎవరో గుత్తకు తీసుకున్నట్టు, మరెవరూ వ్రాయడానికి వీల్లేకుండా ఆంక్షలు విధించినట్టు, యివేం జంకు గొంకులయ్యా ప్రకాశం! ఎవడి అనుభవాలు వాడివి ఎవడి అనుభూతి వాడిది బేషుగ్గా వ్రాయొచ్చు ఎన్నికలకు నిలబడటానికే హక్కున్నప్పుడు కథలు వ్రాయడానికా సందేహం?"

"శ్రమ అనుకోకపోతే నా కథలన్నింటినీ మీకు చూపించుకోవాలనుంది "

"నిశేషంగా చూపించవచ్చు ఏవీ నీ కథా సంపుటాలన్నీ యిలా తీసుకొచ్చేసేయ్! కలయపరికించేస్తాన" అన్నాడు రాధాపతి

ప్రకాశం అల్మారా తెరిచి ఆకారంలో జవిశంగడి ఖాతాపుస్తకాల్లావున్న నాలుగు సంపుటాలను వెలికి తీశాడు "వ్రాయడానికైతే నేను చాలా కథలే వ్రాశాన నా మట్టుకు నాకేమో యివి బాగున్నట్టే వున్నాయి కానీ ఎందుకోమరి

"చూస్తానుగా! చూసి చెబుతాను" అంటూ చేతికి దొరికిన పుస్తకాన్ని తెరిచేశాడు రాధాపతి

ఉదయం తొమ్మిది గంటలకనగా పుస్తకం తెరిచిన రాధాపతి మధ్యాహ్నం పన్నెండుదాకా చదువుతూనే వుండిపోయాడు ఆ తరువాత కళ్ళు మూసుకుని ఆలోచనలో పడ్డాడు ప్రకాశం సృష్టించిన విచిత్ర ప్రపంచం యింకా అతడి మనోనేత్రంముందు తాండవిస్తూనేవుంది తిండీ, గుడ్డా లాంటి జీవన్మరణ సమస్యలు అక్కడ జనాన్ని బాధించవు త్యాగాలు, ఉపన్యాసాలూ, మోతాదు మీరిన మంచి తనాలు ఆ సమాజంలో కోకొల్లలు మిట్టపల్లాలైతే వున్నాయిగానీ, మొత్తంమీద అక్కడి బ్రతుకబాటలన్నీ తారురోడ్లు లేదా అప్రశ్రుతులను దరిజేరనివ్వని శ్రావ్యమైన పాటలు భర్తృహరి నుడివినట్టుగా అక్కడి మానవులకు రెండే రెండు గతులు వాళ్ళు ఆదర్శాలకోసమే జీవిస్తారు అపజయాలు వాటిల్లగానే మరణిస్తారు ఒకవిధంగా చూస్తే ప్రకాశం కథలన్నీ కలలు! ఐతేనేం, అవి తీయటి కలలు!

మధ్యాహ్నం భోజనం చేశాక ఒళ్ళెరుగని నిద్రకు లోనయ్యారు రాధాపతి సాయంత్రం మూడు మూడున్నర కెప్పుడో మేలుకున్నాడు అప్పటికైనా మంచంమీదినుంచి క్రిందికి దిగాలనిపించలేదు కానీ చేతికర్ర పొడుచుకుంటూ ముసలా


ఆమ్లా హెయిర్ ఆయిల్

శుద్ధమైన ఓషధులతో తయారై, ప్రతి బిందువు మీకు చల్లదనం యిస్తుంది




RATNAM'S N-OIL

అంగనరములు బలహీనతి చెంది చిన్నదినతో తిరిగి యథాప్రకారం అయిపూర్ణ సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది 1 సీసా రూ 10 లు వి. పి. 1 4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది ఇంగులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0 0 లు

డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904) మునిసిపల్ బిల్డింగ్స్, అజంపూరా హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

పండిత
డి గోపాలాచార్యులవారి
బ్రాహ్మ్యమృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాను 17

కాశ్మీర్ శాల్వ రు. 6/-లకే



ఆకర్షణీయమైన పెద్దసైజు కాశ్మీర్ శాల్వ మీరు కోరిన నమూనాలో రు 6 కే పొందండి పోస్టేజి, ప్యాకింగు రు 1-50 షరా: 2 శాల్వాలు ఒకేదఫా కొన్నవారికి పోస్టేజి ఉచితం 3 శాల్వలు కొన్నవారికి ఒక శాల్వ ఉచితం.
HIND SHAWL HOUSE
Urdu Bazar, (A.W) Delhi-6.

యన లోపలికి వచ్చేసరికి లేవడం తప్పనిసరై పోయింది

"కూర్చోనాయనా, కూర్చో పరవాలేదులే" అంటూ ముసలాయన కుర్చీలో కూర్చున్నాడు "మా ప్రకాశం చెప్పాడు నిన్నుగురించి ! ఏవో కథలూ కారణాలూ వ్రాశావటగా! మంచిది, మంచిది మావాడుగూడా ఈమధ్య ఏదో వ్రాస్తున్నాడట! వాటి గొడవ నాకేమీ తెలీదనుకో! నేను నీతో చెప్పదలచుకున్న విషయం వేరు వీడు మొన్ననే బియ్యే ప్యాసయ్యాడు చేస్తే చేయవచ్చుగానీ, ఉద్యోగం చేసితీరాలన్న కక్కుర్తి ఏమీలేదు కానీ వచ్చిన చిక్కేమిటంటే, వీడికి పగటిపూట పుట్టినపిల్లా నచ్చదు రాత్రివేళ పుట్టిన పిల్లా నచ్చదు ఇదేం విపరీతమని ఒకసారి వాళ్ళమ్మ నిలదీసి అడిగితే అదేదో నవలలోవున్న అమ్మాయిలాంటిదైతే పెళ్ళాడుతానన్నాడట వీడు!"

రాధాపతి తెల్లబోయాడు ఇదేదో సరిక్రొత్త జబ్బు! ఆధునిక వైద్యశాస్త్రం దీనికింకా నివారణ కనిపెట్టిందో లేదో తనకు తెలియదు !

ఐనా ఈమాటచెప్పి తాతగారిని హడలగొట్టా లనుకోలేదు రాధాపతి ! "కుర్రవాడుగదండీ ! మొదట యిలాగే అంటుంటాడు పెద్దవాళ్ళు మీరు కాదు కూడదని పట్టుబడితే, కళ్ళు మూసుకుని ఆ మూడుముళ్ళూ వేసేస్తాడు "

ముసలాయన తన ప్రసంగాన్ని మరికొంత సేపు కొనసాగించేవాడే! కానీ అంతలో వేడి వేడి పూరీలతో ప్రకాశం లోపలికి రావడంతో ఆయన నోటికి తాళం పడింది

*   *   *

ఉత్కంఠ ఉరకలువేస్తున్న చిత్తానికి పగ్గాలు తగిలించలేక ఆసక్తిని ప్రకటిస్తూ రాధాపతివైపు చూచాడు ప్రకాశం మోచేతిని తలగడగా వుంచుకుని, చెదరిన తలవెంట్రుకల్లోనుంచీ తలను అదిమి పట్టుకుని యిసుకలో పడుకున్న రాధాపతి గూడా ప్రకాశంవైపే చూస్తున్నాడు

"అన్యథా భావించకండి మేష్టారూ ! ఎందుకో మరి అదే, ఆ గాజు దాన్ని గురించి తెలుసుకోవాలనుంది " కోరికను బయటపెట్టేశాడు ప్రకాశం.

బదులులేదు! దట్టంగా క్రమ్ముకుంటున్న చీకటిలో ముద్దలా పడుకున్న రాధాపతిలో కదలిక గూడా లేదు

"పోనీలెండి మేష్టారూ! మీ మనసుకు బాధాకరమైన విషయమైతే మళ్ళీ మళ్ళీ అడగను "

"ఏంలాభం ప్రకాశం! ఆర్పడానికీ, తీర్చడానికీ వీల్లేని బాధ కాలగర్భంలో కలిసిపోతున్న ఆ విషాద గాథను మళ్ళీ త్రవ్వి తలకెత్తుకోవడం ఎందుకు చెప్పు "

ఒక నిమిషం నిశ్శబ్దంగా గడచిపోయిన తర్వాత, మెల్లిగా లేచి కూర్చున్నాడు రాధాపతి "ఐనా కెలికిన తర్వాత కుంపటి రాజుకోకుండా వుంటుందా ప్రకాశం! ఉండదు వినాలని నువ్వింతగా కుతూహలం ప్రకటిస్తుండగా దాచుకోవడాని కిదేమైనా రాజకీయ రహస్యమా! విను ప్రకాశం! ఎప్పుడో ఏడాది కొకటి రెండుసార్లు నీబోటి మిత్రుల కెవరికైనా చెప్పుకునే కథ ఎక్కడినుంచీ ప్రారంభించాలో తోచడంలేదు "

# చేదు నిజం

కాసేపు ఆకసంవైపు చూచి, ఒకసారి వేడిగా నిట్టూర్చి యించు మించు అదొక స్వగతంలా చెప్పుక పోసాగాడు రాధాపతి

"అవి నా చిన్ననాటి రోజులు పది పదిహేనేళ్ళుగా పిల్లలు లేకుండావున్న యింట్లో వెయ్యి నోములకు, పూజలకు ఫలంగా కలిగినవాణ్ని నేను నా దురదృష్టం, నాకు తొమ్మిదోయేడు జరుగుతుండగా తల్లి చనిపోయింది అమ్మలేని వెలితివల్ల ప్రపంచం చీకటిగుయ్యారంలా కనిపించేది మనసులో ఏదో దిగులు మ్రోగించేవారులేక మూగబోయిన వీణలా ఎక్కడబడితే అక్కడ మవునంగా కూర్చుండి పోయేవాణ్ని ఓరోజు అలాగే అరుగుమీైన కూర్చుని వున్నాను వీధిలో బండి ఆగింది బండిలోనుంచీ ఓ నడిప్రాయం ఆడ మనిషి, ఆమె వెంట ఓ ఆరేళ్ళ అమ్మాయి క్రిందికి

> ఇంటి యజమానురాలు పని పిల్లతో "ఏమేపిల్లా అట్లా నోట్లో బెల్లం పెట్టుకొని కూర్చుంటే అబ్బాయి ఏడుపు మానుతాడా? ఏదన్నా పాటపాడి ఆడించాలి కాని
>
> పనిపిల్ల :- ఆడే పాడే పసివాడ అమ్మలేని నినుచూడ కన్నీటి కథ ఆయె
>
> మైలవరపు వసుంధరాదేవి
> (హైదరాబాదు)

దిగారు దిగిన వాళ్ళు చక్కా మా యింటికే వచ్చేశారు ఆరోజు సాయంకాలం నాన్నగారి మూలంగా నాకు తెలిసింది—ఆవిడ మా నాన్నగారి పిన్నమ్మ కూతురట! ఎక్కడో బడిపంతులుగా పని చేస్తూ వుండిన ఆమెభర్త హఠాత్తుగా చనిపోయాడట ఆస్తిపాస్తులులేక, ఆదరించేవారులేక అవస్థలపాలైన ఆ అక్కచెల్లెళ్ళి మా నాన్నగారు వచ్చి తన దగ్గరే వుండిపొమ్మన్నారట కథంతా చెప్పి "నువ్వామెను అత్తయ్యా అని పిలవాలిరా రాధాపతీ!" అన్నారు నాన్నగారు

అత్తయ్యరాకవల్ల అమ్మలేనికొరత తీరిపోయింది వ్రేళ్ళకు నీళ్ళందక వాడిపోయిన చెట్టుపైన జడివాన కురిస్తే ఏమవుతుంది? అనతికాలంలో ఆ చెట్టు లేచివుళ్ళతో పులకరించి కలకలలాడుతుంది అవును అలాగే నా ముఖంలోకి వెలుగు వచ్చింది

అత్తయ్యతోబాటుగా ఓ ఆరేళ్ళ అమ్మాయి గూడా వచ్చిందని చెప్పానా ప్రకాశం! ఆ పిల్ల ఎందుకొచ్చిందనుకొన్నావు? అది బీడుపడిపోయిన నా బ్రతుకుపొలంలో ముంగారుపంటల బంగారాలను పండించి రాసులు పోయడానికే వచ్చింది. పేరు రుక్మిణి బొద్దుగా బొండుమల్లెపువ్వులా వుండేది నవ్వినా, నగవైరివిల్లునుదెచ్చి పొడి పొడిగా నూరి 'ఉఫ్' అని గాలిలోకి గ్రాదినట్లుండేది ఏడ్చినా, ఎదుటివారి గుండె నీరైపోయేది ఆ పిల్లకు చిటారుకొమ్మలో పూచిన దేవగన్నేరుపువ్వులు కావలసివచ్చేవి లేదా కొనేట్లో కనిపించిన అల్లితామర మొగ్గ కావలసివచ్చేది ఏది అవసరమైనా హుకుం జారీచేయడం ఆమె వంతు ఆజ్ఞను శిరసావహించడం నావంతు

మావూరి ఎలిమెంటరీస్కూల్లో అయిదవ తరగతిలో కృతార్థుణ్నికాగానే పైచదువుకోసం పట్నానికి వెళ్ళవలసి వచ్చింది దూరపు బంధువుల యింట్లో భోజనం ఎంతగా ప్రయత్నించినా బుర్రకెక్కని చదువులు వర్షంకోసం వేచిచూచే చాతకపక్షిలా సెలవులకోసం కాచుకుని కూర్చునేవాణ్ని ఊళ్ళో నాకోసం రుక్మిణి వెయ్యి కళ్ళతో ఎదురు తెన్నులు చూస్తుండేది నేను హైస్కూల్లో చదువుకున్న ఆరేళ్ళలో కాలపురుషు డేం చేశాడనుకున్నావు ప్రకాశం! అతడు రోజు కొకవిధంగా, ఋతువుకొక రీతిగా మా రుక్మిణిని సింగారించడానికి పూనుకున్నాడు ఆమె దసరాలో కనిపించినట్టు క్రిస్‌మస్‌లో కనిపించేదిగాదు క్రిస్‌మస్‌లో ద్యోతకమైనట్టు వేసంగిలో ద్యోతకమయ్యేదిగాదు మనిషినిబట్టి మనసును పోల్చుకునే విద్యలో నా కప్పటికి ఓ నా మా లైనా రావు కానీ నేను అర్థంచేసుకోగలిగాను రుక్మిణంటే ఏమిటి? విరిసి చూపులా! తళుక్కున మెరిసిపోయే నవ్వులా! బుంగముఖం పెట్టుకుని అలిగికూర్చోవడాలా! నవ్వించి, కవ్వించి వెక్కిరింతలతో దూరంగా పారిపోయి, వెనుకపాటువచ్చి కళ్ళుమూసి మారుగొంతుకతో ఎవరినో చెప్పుకోమనే పరిహాసాలా! ఇవన్నీ రుక్మిణి హంగులే! ఐతే ఈహంగులే రుక్మిణిగాదు వీటికి వెనుక వెన్నముద్దలాంటి చిన్న గుండెలోనుంచి పాలపొంగులాంటి పసితలపుల మురళీరవళి వినిపించి తన్మయత్వం కలిగేది నాకు!

స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాను ఇక కాలేజికి వెళ్ళాలి రుక్మిణి ముందుమాదిరిగా నా ఎదుటబడి తిరగడంలేదు ఏదో బిడియం ఆమెను ఆవహించుకుంది రుక్మిణిలోమాత్రమేగాదు అత్తయ్యలో గూడా ఏదో మార్పు దృగ్గోచరమైంది ఎన్నడూ లేనిది, ఆమె ముఖంలో ఏదో ఆలోచన పొడగట్టింది అసలు విషయమేమిటో నా కవగతం కాకమునుపే నగరంలో కాలేజీలు తెరిచేశారు. అది మళ్ళీ ఒక ప్రవాసజీవితం దూరాభారం కావడంవల్ల వారం పదిరోజుల సెలవుల్లో స్వగ్రామానికి వెళ్ళలేకపోయేవాణ్ని కానీ నాన్నగారు మాత్రం అప్పుడప్పుడూ వచ్చి చూచిపోతుండేవారు.

జాబులు వ్రాసేపాటి అక్షరపరిజ్ఞానం లేదు రుక్మిణికి పురాణాలలో జరిగినట్టుగా ఈ కలియుగంలో హంసలూ, మేఘాలూ సందేశాలు తీసుకెళ్ళవు రుక్మిణి కళ్ళల్లో మెదిలినట్టుతోచి, కలల్లో కనిపించగానే కలవరంతో మేలుకుని, కాలెండర్లు చూచి చూచీ విసుగెత్తి, త్వరగా పరి

పూర్తిగాని, విద్యాప్రణాళికప్పైన కోపగించుకుని, ఆ కోపాన్ని పాఠ్యపుస్తకాలప్పైన చూపించి, చివరకు రెండేళ్ళ వియోగయజ్ఞం అర్వాత పరీక్షలన్న అవబృథస్నానాన్ని గూడా ముగించి వూరికి వెళ్ళాను వెళ్ళి ఎలా కనిపించింది రుక్మిణి? ఏమైంది రుక్మిణి? ఏండ్లు పూండ్లుగా నిద్రాహారాలుమాని వ్రతం పట్టికూర్చున్న బాలయోగినిలా ఆమె కృశించిపోయింది. "ఇదేమిటి రుక్మిణీ! ఎందుకిలా అయిపోయా'వని అడిగాను రుక్మిణి బదులు చెప్పదు అత్తయ్య జవాబుగూడా మూకీభావమే! నాన్నగారి మనసులో ఏముందో నా కవగతంగాదు ఓ వైపున సెలవులేమో పూర్తి కావస్తున్నాయి ఆఖరు కొకరోజున యిలా కాదనుకున్నాను రుక్మిణిని ఏకాంతంలోకి లాక్కెళ్ళి 'చెప్పితే చెప్పు లేకుంటే యింక నీకంటికి కనిపించ'నన్నాను 'నామీద ఒట్టే అంతమాటనొద్దు బావా?' అంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది రుక్మిణి 'ఇంత కాలానికి నేను మామయ్యకు భారమైపోయినట్టున్నాను ఎక్కడెక్కడో సంబంధాలు చూస్తున్నారు' అంటూ ముఖాన్ని చీర చెంగులో దాచుకుంది

దగ్గరికి తీసుకుని కన్నీళ్ళు తుడిచేస్తూ 'ఆరు మార్లైనా, నూరు ఆర్లైనా అలా జరగదు రుక్మిణీ! ఏది ఏమైనాసరే, నువ్వే నా భార్యవు మా నాన్న మాత్రమేగాదు, భగవంతుడుగూడా మనల్ని వేరుచేయలేడు' అన్నాను

నేను నగరంలో వుండగా మా నాన్నగారు అప్పుడప్పుడూ వచ్చి చూచిపోతుండేవారని చెప్పానుగదూ! ఆవిధంగా వచ్చిన అనేకపర్యాయాల్లో ఒకసారి ఆయన నన్ను సముద్ర తీరానికి తీసుకెళ్ళారు ఇలాగే అక్కడా యిసుకతిన్నెప్పైన కూర్చున్నాము ఆమాట, ఈమాట మాట్లాడుతూవచ్చి ఆఖరుకు నాన్నగారు 'ఒకటి రెండు మాసాల్లో రుక్మిణికి పెళ్ళిచేసేయాలనుకుంటున్నాను రాధాపతీ!'' అన్నారు

అలాంటి అవకాశంకోసమే వేచివున్నానేమో మరి, కుండబ్రద్దలుకొట్టినట్టుగా నా నిర్ణయాన్ని తెల్పి చెప్పేశాను

నాన్నగారు నిర్ఘాంతపడిపోయినట్టుగా కనిపించారు నోట మాటరాక, ఆగ్రహాన్ని వ్యక్తం చేయలేక, లోపల పెల్లుబుకుతున్న అక్కసునంతా అలాగే దాచుకున్నారు దాచుకుని ఏంచేస్తారులెమ్మనుకున్నాను ఐతే నాన్నగారు ఏపనైతే చేయగూడదో అదే చేశారు ఏం చేయమంటావు ప్రకాశం! స్వార్థం అలాంటిది అవధులుదాటిన ఆశ అలాంటిది వాటి ఎదుట మానవుడికి సదసద్వివేకం నశిస్తుంది

నాలుగైదు నెలలు గడచిపోయాయి ఇంటి దగ్గరినుంచీ ఎలాంటి వర్తమానాలూలేవు ఓరోజు ఉదయం ఊళ్ళో ప్రత్యక్షమయ్యాను ఎదురైనవారు ఎదురైనట్టుగా 'ఒంటరిగా వచ్చావేం రాధాపతీ! పెళ్ళా మెక్కడ?' అని పరామర్శించారు పెళ్ళా! పెళ్ళామా! వీళ్ళకు మతిగానీ పోలేదుగదా! విస్మయావస్థలోనుంచీ తేరుకోనేలేదు నేను 'అక్కడెవడో ఓ కిరస్తానీఅమ్మాయిని పెళ్ళాడేశావట రాధాపతీ! అలాగని చెప్పి మీ నాన్నగారు రుక్మిణికిగూడా మొన్నీ మధ్యనే పెళ్ళి చేసేశారే!' అంటూ విడమరిచి చెప్పారు కొందరు

అప్పుడు నాకే మతిపోయింది! ఇంటికి వెళ్ళాను. అత్తయ్యా లేక, రుక్మిణీలేక చిన్నబోయిన యింట్లో ఎంతోకాలం వుండలేకపోయాను కట్నాలకు కానుకలకు, అంతస్థులకూ ఆడంబరాలకూ ప్రాధాన్యమిచ్చి దినదినప్రవర్ధమానంగా శోభిల్లిన అనురాగలతను అరికాలితో రాచివేసినందుకు నాన్నగారిప్పైన కసి తీర్చుకోడ మొక్కటే గత్యంతరమనిపించింది చీటీ ముక్కయినా వ్రాసిపెట్టకుండా యిల్లూ వాకిలీ త్యజించేశాను ఆఖరుసారిగా రుక్మిణిని కలుసుకోవాలనిపించింది కలుసుకున్నాను కానీ ఆసమయంలో రుక్మిణిని చూచిమాత్రం నేను చేయగలిగిందేముంది ప్రకాశం! నేను వెళ్ళిన సమయానికి రుక్మిణి భర్తయింట్లోలేడు. నేను కనిపించగానే నివ్వెరపడిపోయింది రుక్మిణి నా నిర్దోషిత్వాన్ని వివరించుకున్నాక వలవలా విలపించింది 'నారాత యింతేననుకో బావా! నువ్వయినా సుఖపడాలన్నదే నా కోరిక' అంటూ ఆక్రోశించింది సుఖం అంత సులభంగా, అంత సలీసుగా దొరికే వస్తువా ప్రకాశం! ఏమో, అది దొరుకుతుందన్న నమ్మకమే లేదు నాకు కానీ రుక్మిణి ఆశావాది 'పిచ్చివాలకం విడిచిపెట్టి త్వరగా పెళ్ళిచేసుకో బావా!'' అంటూ ఆమె తన చేతిలో నుంచీ ఈ రబ్బరుగాజు తీసి నాచేతిలో పెట్టింది 'లోకం గొడ్డుపోలేదు బావా! నాలాంటి అమ్మాయి నీకు దొరక్కపోదు పెళ్ళయ్యాక నువ్వు నీ చేతులతో స్వయంగా ఈగాజును మీ ఆవిడకు తొడగాలి దీన్ని చూచినప్పుడల్లా నేను నీకు గుర్తుకొస్తుంటాను పెళ్ళి కాగానే మీ రిద్దరూ యిక్కడికి వచ్చి వెళ్ళాలి తప్పక రావాలి బావా!'' అంటూ ద్వారం దగ్గర నిల్చుని సాగనంపింది


విన్నావా ప్రకాశం! ఇదీ గాజుకు సంబంధించిన వృత్తాంతం ఆనాటినుంచీ ప్లాట్ఫారాల్లో, సముద్ర తీరాల్లో, యింకా పదిమంది ప్రోగైన బహిరంగ స్థలాల్లో గాలిస్తూనే వున్నాను ఎక్కడా మా రుక్మిణిలాంటి అమ్మాయి కనిపించనేలేదు "

రాధాపతి కంకణోదంతం ముగించేసరికి టవును లోనుంచి ఎనిమిదిగంటల సైరన్ వినిపించింది. త్రోవపొడుగునా ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు ఇంటికి వెళ్ళగానే భోజనాలు వడ్డించారు. డాబాప్పైన పడకలు వేయించాడు ప్రకాశం గడచిన రాత్రిలాగే ఈ రాత్రి గూడా ప్రకాశానికి యిప్పుడిప్పుడే నిద్రపట్టే సూచనలు లేవు రాధాపతి ప్రణయగాథ అతడి బుర్రలో వుండి వుండి గింగుర్లు తిరుగుతోంది మానసాకాశమంతటా నిబిడీకృతమైన విషాదానుభూతి అతణ్ని నిశ్చలంగా పడుకోనిచ్చిందిగాదు. మొదటి ఆటనుంచీ ప్రేక్షకుల మరలి వచ్చేదాకా డాబాప్పైన పచార్లు తిరుగుతూవుండి అతడు తిరిగివచ్చి పడకప్పైన కూర్చున్నాడు ఎప్పుడు నిద్ర పట్టిందోగానీ, వెల్లికిల పడుకుని చేతులు చాచుకుని హాయిగా నిద్రపోతున్నాడు రాధాపతి ప్రకాశం ఆశ్చర్యపడ్డాడు తనలోని జలరాశినంతా ప్రపంచంప్పైన కుమ్మరించి, తేలికపడి తెల్లగామారి దూది పింజలా ఆకాశాన తేలిపోయే శరత్కాల మేఘమా ఈయన?

*   *   *

మరునాటి ఉదయం నిద్రలేవడమే 'ఊరు వూరు' అని కలవరిస్తూ లేచాడు రాధాపతి పది గంటలకో రైలువుంది దానికే వెళ్ళితీరాలన్నాడు "స్టేషను దాకా బట్కా మాట్లాడుకుందామా మేష్టారూ" అన్నాడు ప్రకాశం "ఎందుకు ప్రకాశం! మెల్లగా నడిచే వెళ్దాం'' అన్నాడు రాధాపతి

సందు గొందుల్లోపడి అరమైలుదూరం నడిచేసరికి పెద్దబజారు ఎదురైంది తాను చదివిన నవలల్ని గురించి, కథల్ని గురించి ఉపన్యాసం వర్షిస్తున్నాడు ప్రకాశం మిత్రుడికి చెవులు మాత్రం వప్పగించి రాధాపతి వీధికిరువైపులా బారులుతీర్చి నిల్చున్న అంగళ్ళనూ, కట్టడాలనూ చూస్తున్నాడు పరధ్యానంగా నడుస్తున్నాడేమో, అతడు మాటి మాటికీ వెనుకబడిపోసాగాడు ఆఖరు కొకసారి



# చేదు నిజం

ప్రకాశం వెనుదిరిగి చూచేసరికి రాధాపతి తనను వెంబడించడమేలేదు! నాలుగురోడ్ల కూడలిలో గడియారపుస్తంభం నీడలో నిల్చుని అతడు మెడకాయపైన తలకాయను సర్దుకుంటూ దిక్కులు చూస్తున్నాడు

"ఏంకావాలి మేష్టారు! ఫరవాలేదు, చెప్పండి" అంటూ వెనుదిరిగి దగ్గరికి వచ్చాడు ప్రకాశం

ఆలోచనతాలూకు వత్తిడివల్లకాబోలు రాధాపతి కళ్ళు, కనుబొమలు, ఫాలతలమూ కుంచించుకపోయాయి నాలుగైదు క్షణాలు అలా గడిచిపోయిన తర్వాత "చూడు ప్రకాశం! ఎందుకు, ఏమి మొదలైన ప్రశ్నలు కురిపించకుండా నువ్వు నాకో సాయం చేసిపెట్టాలి" అంటూ అతడు జేబులోనుంచి రబ్బరు గాజు పైకి తీశాడు "అంగడికివెళ్ళి యిదే సైజులో సరిక్రొత్తఫేషనుగాచూచి ఓ డజను గాజులు తెచ్చిపెట్టగలవా ప్రకాశం!"

ప్రకాశం బిత్తరపోయాడు అతడి పెదవులైతే చలించాయి ఎనా ప్రశ్నలు వెలికిరాకుండా అతడు తనను తాను సంయమించుకుని "అలాగే మేష్టారూ! మీ రిక్కడే వుండండి" అంటూ గాజులంగడికి అభిముఖంగా నడిచాడు

వెళ్ళినపని పూర్తిచేసుకుని అయిదు నిమిషాల్లోనే తిరిగి వచ్చాడు ప్రకాశం

అక్కడినుంచి స్టేషను చేరుకునేదాకా మార్గమధ్యంలో మాటలులేవు

"టికెట్టు కొనుక్కోవడానికి కావలిసినన్ని డబ్బులు నాదగ్గరే వున్నాయి ప్రకాశం" అంటూ జేబులో చేయి వేశాడు రాధాపతి

"వద్దు మేష్టారూ! ఉంటేవుండనివ్వండి అవిమరెందుకైనా పనికొస్తాయి" అంటూ తనే టికెట్టు గూడా కొనిపెట్టాడు ప్రకాశం

అంతలో రైలు గూడా రానే వచ్చింది

రాధాపతి పెట్టెలోకెక్కి కిటికీ దాపున కూర్చున్నాడు ప్రకాశం ప్లాట్‌ఫారంపైన నిల్చున్నాడు

చిరునవ్వుతో మొదలెట్టాడు రాధాపతి "నువ్వు నన్ను అపార్థం చేసుకుంటున్నావేమో ప్రకాశం! కానీ ఏంచేయమంటావు చెప్పు ఎవరి బలహీనతలు వాళ్ళకుంటాయి రబ్బరుగాజు కంటబడేసరికి నీలో చెలరేగిన వూహల్ని పసికట్టగానే నాకు నవ్వొచ్చింది కాస్త తమాషా చేయాలని బుద్ధి పుట్టింది నాకు ఆశ్చర్యంగూడా కలిగింది మరి! నేనింకా పెళ్ళికాని వాడిలా కనిపిస్తున్నానా ప్రకాశం? నాకు ముగ్గురు బిడ్డలు మా ఆవిడపేరుగూడా రుక్మిణి! రాత్రిచెప్పిన కథలో ఎక్కడైనా కథానాయిక ఆకారాన్ని మనసునూ వర్ణించివుంటే ఆ వర్ణనలుమాత్రం కొంచె మించుమించుగా మా రుక్మిణికి సరిపోతాయి అంతకు మించి ఆ కథలో వాస్తవంకోసం అన్వేషించవద్దు! నేను మీ వూరికి బయల్దేరుతుంటే, యిక్కడ నాకు గొప్పగా సన్మానాలు జరిగిపోవచ్చునని మా ఆవిడ సంబరపడిపోయింది వస్తూ వస్తూ తనకో డజను గాజులు తెచ్చిపెట్టమని, సైజుకోసం ఈ గాజును నా జేబులో వేసింది నిజమింతే ప్రకాశం! వాస్తవమెప్పుడూ కల్పనలా మనోహరంగా వుండదు కానీ నీకు హృదయంగమంగా భాసించిన కల్పనాకథను నేను తప్పనిసరిగా రద్దుచేసుకోవలసి వచ్చిందంటే, ఈ వాస్తవం ఎంతటి బలవత్తరమైనదో నువ్వు వూహించుకోగలవు "

రెప్పపాటులేని కళ్ళతో మంత్రముగ్ధుడిలా రాధాపతికేసి చూస్తున్నాడు ప్రకాశం

"పోగా నీకో హితవు ప్రకాశం!" రెండు భుజాలపైనా రెండుచేతులు వేసి ప్రకాశాన్ని దగ్గరకి లాక్కుంటూ అన్నాడు రాధాపతి "పెళ్ళి చేసుకోడానికి ఒప్పుకుని నువ్వు నాకు త్వరగా ఆహ్వానం పంపాలి ఏదో నవలలోవున్న అమ్మాయిలాంటిదైతేనే పెళ్ళాడుతానని పంతంపట్టికూర్చోవద్దు పెళ్ళాడిన తర్వాత నీ కర్థాంగిగా వచ్చే అమ్మాయిలో నీకు కావలసిన కథా నాయికలక్షణాలను వూహించుకో లేదా సృష్టించుకో జీవితంలోగానివ్వు, కళలో గానివ్వు వాస్తవం అంగిగా, కల్పన అంగంగా వుండటం మంచిది "

"అలాగే మేష్టారు అలాగే" అన్నాడు ప్రకాశం

"వస్తాను ప్రకాశం వస్తాను" అన్నాడు రాధాపతి రైలు కదిలింది ★


ప్రపంచ ప్రఖ్యాత
కాఫ్ సిరప్



కోరింత దగ్గులకు మరియు యితర అన్ని దగ్గులకు




పెర్టూసిన్
పిల్లలకు, పెద్దలకు పనికివస్తుంది

ఇండియాలో తయారుచేయువారు:
ఫ్రాంక్ రోస్ అండ్ కంపెనీ లిమిటెడ్,
కలకత్తా
ఇ టీ షా లిమిటెడ్ వారితో యేర్పాటు ప్రకారం
(స్విట్జర్లాండు)

మద్రాసు స్టాకిస్టులు. మెసర్సు ఖండేల్వాల్ బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్.,
82, శంభుదాస్ వీధి, జి.టి. మద్రాసు-1.

ఇంటిల్లిపాదికి
ఆనందంచేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!

తెలుగు వారపత్రికలన్నిటిలో 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అత్యధికమైనది. ప్రకటనలను 'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో వేసి మీ వ్యాపారం అభివృద్ధి చేసుకోనండి. వివరాలకు అడ్వర్టయిజ్ మెంట్ మేనేజర్ 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' 7 తంబుచెట్టివీధి, మద్రాసు-1 కి వ్రాయండి.